# ఓ సారి ఆలోచించి ఓటు వేయండి



అంగడిరైచూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



లక్ష్మిపల్లిలో జరిగిన సభకు హాజరైన గ్రామస్తులు

కొడంగల్, నవంబర్ 27: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. మూడుగంటల కరెంటు, బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే 24గంటల కరెంటు వస్తదని ఏది కావాలో ప్రజలు ఓసారి ఆలోచించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంగడిరైచూర్, టేకల్ కోడ్, లక్ష్మిపల్లి, సంగాయిపల్లి, హస్నాబాద్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018కి ముందు కొడంగల్ నియోజకవర్గం ఏవిధంగా ఉండేది.. ప్రస్తుతం ఏవిధంగా ఉందో ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో 25 సంవత్సరాలు గుర్నాథ్‌రెడ్డి, తొమ్మిది సంవత్సరాలు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా ఉండి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ప్రజల్లోకి వస్తే ప్రశ్నిస్తారనే భయం రేవంత్‌రెడ్డికి పట్టుకుందన్నారు. రైతుబంధు సాయం రైతుల ఖాతాలో జమచేసే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తే..కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ ఈ ఐదురోజులు మాత్రమే దావత్ ఇస్తుందని, ఆ తరువాత పస్తులు పెడుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వచ్చి ఓటు వేయాలని అడగడం మర్యాదగా ఉంటుందని, ఫొటోను చూపించి ఓటు వేయమని అడగడం అహంకారానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రజల మధ్యన ఉండే నాయకుడిని ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవింద్, భీమమ్మ, గుండప్ప, వైస్ ఎంపీపీ రహ్మత్‌ఖాన్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు రఘుపతిరెడ్డి, చిన్న ఫకీరప్ప, భీములు, బిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగడిరైచూర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు

# సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

గండీడ్, నవంబర్ 27: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రుసుంపల్లి, సల్కర్‌పేట్, రంగారెడ్డిపల్లి, కప్లపూర్, జానంపల్లి, గోవిందుపల్లి, వెన్నాచేడ్, లింగాయిపల్లి, జక్లపల్లి, జిన్నారం, చెల్మిల్లా జిన్నారం తండాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు బీఆర్‌ఎస్ వైపు ఉన్నారని ఈసారి కూడా పరిగిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ప్రత్యర్థి పార్టీల వారు ఎన్ని ఎత్తులు వేసినా బీఆర్‌ఎస్ విజయాన్ని ఆపలేరన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టాలన్నారు. ఇంటింటికీ తాగు నీరు ఇచ్చి ఆడపడుచుల కన్నీళ్లు తుడిచారని. ఈ రోజు కరెంటు, నీళ్ల కష్టాలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పరిగికి సాగు నీళ్లు రాబోతున్నాయని దీంతో పరిగి మొత్తం పచ్చని పంట పొలాలతో కళకళలాడనుందన్నారు. తండాలను, చిన్న, చిన్న గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసి తండాలను గిరిజనులే పాలించుకునే విధంగా రూపుదిద్దడం జరిగిందన్నారు. మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మనమే పాలించుకుందాం.. కానీ మరొకరి చేతులో ఎందుకు పెడతామన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోకండి ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఉప్పరి గోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, బిక్షపతి, సర్పంచులు, శ్రీనివాస్, వనజ, రవీందర్‌నాయక్, వెంకటయ్య, కాంతమ్మ, ఎంపీటీసీ శైలజ, వెంకటేశ్, రేణుక, కోఆప్షన్ సభ్యులు సలీం, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, పరిగి రామన్న, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, రాజ్‌కుమార్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, గిరెమోని అంజిలయ్య, వెంకటయ్య, అశోక్ గౌడ్, బాలవర్ధన్‌రెడ్డి, వడ్ల శ్రీనివాస్, ఖాదర్, మన్సూర్, మణిక్యం, దశరథ్, వెంకట్‌రాములు, గోవిందు, మల్లేశ్, కృష్ణయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సల్కర్‌పేట్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే సకలజనుల సంక్షేమం

పరిగి, నవంబర్ 27 : సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే సకలజనుల సంక్షేమం జరిగిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి తరపున ప్రతిమారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరే విధంగా, నేరుగా లబ్ధిదారులకే పథకాలు అందేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. సంక్షేమం కొనసాగాలంటే సీఎం కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె.వెంకట్‌రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బి.సుభాష్ చందర్ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మారుతి, వెంకటయ్య, బి.యాదయ్య, బి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి కొత్త ఓటర్లు

పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన కొత్త ఓటర్లు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీకి జై కొట్టారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి సమక్షంలో ఆరిఫ్, ఆషిస్, అబ్బు, అమ్జద్, ఇర్ఫాన్, ఆమెర్, గణేశ్, యాసిర్‌లతోపాటు 50 మంది కొత్త ఓటర్లు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ ప్రతిమారెడ్డి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, బీఆర్‌ఎస్ నాయకులు మౌలానా, తాహెర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రతిమారెడ్డి

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

పరిగి, నవంబర్ 27: కౌంటింగ్ ముఖ్యకూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. సోమవారం ఎన్నికల పరిశీలకులు ఆకాష్, ఠాకూర్‌తాప, ఎస్పీ కోటిరెడ్డిలతో కలిసి పరిగి మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు, సదుపాయాలు, పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు తదితర అంశాలపై ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టెలిఫోన్, ఫ్యాక్స్ సదుపాయాలు త్వర గా ఏర్పాటు చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులకు సూచించారు. కౌంటింగ్‌కు సంబంధించి ముఖ్య కూడళ్లలో వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీటి సరఫరా ఉండేలా మరుగుదొడ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం పరిగిలోని మినీ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. 29వ తేదీ ఉదయం నుంచి ఎన్నికల సామగ్రి పంపిణీ నేపథ్యంలో మంచినీరు, పార్కింగ్ ఏర్పా ట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో పరిగి ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయకుమారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లోకి..



మహ్మదాబాద్, నవంబర్ 27: మండల పరిధిలోని కంచన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి పలువురు కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిలయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భిక్షపతి, నాయకుడు గోపాల్‌రెడ్డి, నర్సప్ప, రాములు, యాద య్య, ర్యాకం రాజు, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీను, సాయికుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

## కొనసాగుతున్న ప్రచారం



దోమ, నవంబర్ 27: పరిగి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ఆపార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం మోత్కూర్ గ్రామంలో వైస్ ఎంపీపీ మల్లేశం ఓ అవ్వకు కారుగుర్తును చూపించి ఓటు వేయాలని కోరారు.



కులకచర్ల, నవంబర్ 27 : కులకచర్ల, చౌడాపూర్ మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి మహేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. డమ్మీ ఈవీఎంల ద్వారా ఓటు వేసే తీరును వివరిస్తున్నారు.

## ఎస్టీయూటీఎస్ ఉపాధ్యక్షుడిగా బసిరెడ్డి ఎన్నిక

పరిగి టౌన్, నవంబర్ 27 : ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పరిగికి చెందిన బసిరెడ్డి , రాష్ట్ర కార్యదర్శిగా పవన్‌కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం నగరంలో జరిగిన సంఘం కౌన్సిల్ సమావేశంలో తమపై పూర్తి నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు రాష్ట్ర సంఘానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘాన్ని మరింత పటిష్ట పర్చేం దుకు కృషి చేస్తామని వారు చెప్పారు.